# Tenala Tetala Matala Lo

Singer: Unknown

## TELUGU

తేనెల తేటల మాటలతో మన దేశ మాతనే కొలిచెదమా
భావం భాగ్యం కూర్చుకొని ఇక జీవన యానం చేయుదమా

సాగర మేఖల చుట్టుకొని సుర గంగ చీరగా మలచుకొని
గీతా గానం పాడుకొని మన దేవికి ఇవ్వాలి హారతులు

గాంగ జటాధర భావనతో హిమ శైల శిఖరమే నిలబడగా
గలగల పారే నదులన్నీ ఒక బృంద గానమే చేస్తుంటే

ఎందరో వీరుల త్యాగఫలం మన నేటి స్వేచ్ఛకే మూలబలం
వారందరినీ తలచుకొని మన మానస వీధిని నిలుపుకొని

Generated by Vijayavipanchi